అమ్మాయి పెళ్లి

[కథ]

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

అమ్మాయికి పెళ్లి కావాలి. ఇక ఆపటానికి వీల్లేదు—అంటూం దంటావిడ. అంటూం దేవిటి? నిజవేమాడానూ ... ఏదీ? అమ్మాయికప్పుడే పద్ధాలుగు వెళ్లి... అన్నట్టు అది ఆవెంకట్రావయ్యగారితో అన్నముక్క. యథార్థానికి పదహారు వెళ్లడానికి సిద్ధంగా వుంది మరి! అంటే పెళ్ళి—ఏదీ? ఈమాటలోనన్నా—చెయ్యాలన్నమాటే... ఆపడానికి వీల్లేదన్నమాటే.

ఏం పెళ్లిళ్లో పెనబ్బా! యెంతకష్టం? మరీ పెద్దయినపిల్లల పెళ్లిళ్లు...బోలెడేసి కట్నాలంపోసి చేసినా—ఇప్పుడు కట్నాలేమైనా తగ్గినయ్యా? అబ్బే—అయి దు గో జు ల పెళ్ళిళ్ళు చేసినా, అలకలూ పానూ అని పెళ్ళివారు రక్తంపీల్చినా...ఓ విధంగా అప్పటి పెళ్లిళ్లే సుఖమనిపిస్తూంటేం? అంటే మరి ఆరోజుల్లో ఒకరిచిక్కు లింకోటి తక్కువ్వుల్లానే ఉండేవి. ఇప్పుడలాకాదాయె! ఎవడి సమస్యవాడిదీ ఎవడిమటుకు వాడు తన కూతురి పెళ్ళివిషయం వైలోపల్లోపల పిడుక్కుచస్తాడేగాని పైకి నోరుచేసుకుని, "నేను హైరాన పడిపోతున్నానర్రో," అనడాయె...ఏదోవిధంగా ఆ మూడు ముళ్లూ పడగానే తన ప్రయోజకుడైనందువల్ల పిల్ల పెళ్లి చేసెయ్యి గలిగినట్టు నటిస్తాడాయె...ఇంకోరి మాటెందుకూ!"ఏం వోయ్, కాంతం? మీరాజి పెళ్లే విటి యెప్పుడు చేస్తావ్? సమ్మంధం చూశావా యెక్కణ్ణా?" అని అడిగితే, సమ్మంధానికేం వోయ్? అనుకుంటే అయిదు నిముసాలపట్టమూ! ఏదీ? రాజి కిప్పుడేగా పద్ధాలుగెళ్లాయ్?" అని తను అనటంలా?

సార్దా ఆక్టు చట్టం బండలయిరి. యెవడొచ్చి రిపోర్టివ్వొచ్చాడు గనక! అమ్మాయికి నాలుగేళ్ల క్రితంవే ఆపాత పద్ధతిలోనే మూడుముళ్లూ పడేసుంటే బాగుండిపొయ్యేదే మరి అయితే. ఈయేడెక్కడికెళ్లనించీ ఉంటున్నదీ బస్తీలో నాయె—ఇంత మంది సంస్కార్లు మధ్యవాయె. నాలిగేళ్ల క్రితం వేనిజంగా అమ్మాయి పెళ్లేచేసుంటే వీళ్లంతా కాకులు పొడిచినట్టు పొడిచేసుండేరూ? ఇంకా పెళ్లి ప్రయత్నంలో లేవేవని ఇలా తిసుస్తున్నారు గాని!

ఏవిటి? పిల్ల పెళ్లంటే మాటలా? ఆవెంకట్రామయ్యగారబ్బాయి యితే బాగానే ఉన్నాడు—అంటూం దంటావిడ. పిల్లాడికి ముప్పై ఉంటాయో, ఏవిటో చెప్పడానికేం? ఇరవై నాలుగంటారు! ..నల్లగా, పొట్టిగా, బొద్దుగా—ఫరవాలేదు. అందాలకేం విట్టే?...ఏం వయినా,గుంతు, పెద్దసమ్మంధం...భారీవ్యవహారం...మరి బాడిరాయి, ఇటికరాయికదిలి నట్టుకదుల్తుందా? ఆవెంకట్రావయ్యగారు ఓవిధాన బయట పడ్డు!...

"ఏంవండీ? అమ్మాయి కెక్కణ్ణా మంచి సమ్మంధాలుంటే కొంచెం చెబుదురూ!"

"సమ్మంధాలే! హా హా హా హా! యెక్కడికీ?"...

"ఏంవండీ? వెంకట్రామయ్యగారూ? లక్ష్మణరావుగారి తిమ్మక్కి కమ్మాయి నిస్తారా అనడుగుతున్నారు,మీఅభిప్రాయం ఏంవిటి?"

"ఛేష్! చేసెయ్యండీ!"

"అవును కానండీ, ఆ ఖర్రాడికి పెల్లకన్నూ!—"

"పోనిస్తురూ! పెల్లకన్నంటే అవృష్టం వేగదూ?"

"బొత్తిగా చదువుకూడా లేదండీ.బియ్యే పూర్తిచెయ్యకుండా వొదిలేశాడు."

"ఏదో నాలుపరాళ్లు తెచ్చుకుంటున్నాడుగా?"

మరి, ఆమాటంటే ఎవరికన్నా మండుకుండా, మండదా? అమ్మాయికి నూరు రూపాయలు తెచ్చుకుంటున్నవాడు గొప్ప సమ్మంధంవనా? తనకొడుక్కు కొంచెమాదిరోతిని తెస్తాడో ఏంవిటో!... చూస్తాం గదూ?... నెలకో నెయ్యిరూపాయ లార్జిస్తున్నాడు... గొప్పవాళ్లంవనేగా ఆ అహంకారం!...

"వాళ్లసమ్మంధం చేసుకోవాల నన్న స్వదు వాళ్లమీద ఆగ్రహించి ఏంలాభం వండీ?" అంటూందం టావిడ.

ఆగ్రహించడం వంటే...ఆగ్రహించరూ మరీ? వాళ్లడబ్బు వాళ్లకుండుగాక! అంతకూత్రానికే మనల్ని చులాగ్గాస్తే మనం సహిస్తాంవా? ఎవరి కెక్కువ?

అంటే... "వారెక్కువనే గానుటండీ మనపిల్లను వాళ్ల బ్బాయికి చేసుకుందాం పనుకుంటా?" అంటూందం టావిడ.

అదే పొరబాటు...వారంతవారం మేమనవూ అని వారమనుకునే పక్షంలో ఇచ్చి పుచ్చుగోడాలుగాని వారంతవారు వారనుకుంటే మనంతవారం మనం!... వారి డబ్బుచూసుకునివా రహంకరిస్తే, మనపిల్లను చూసుకుని మనం అహంకరించవద్దూ?... చెప్పవేంవే?...

ఏంవటన్నా అంటే..."మీకసలు కిల్లు పెళ్లిచేసి తెలివితేలుల్లేవు. వెంకి...పిల్లాడి [illegible] పెట్టి [illegible] కి! ... [illegible] పెడ్డు! ... [illegible] వెంకట్రావయ్యగారబ్బాయికూడా బయట పెట్టింగ! ... ఆడవాళ్లను నమ్మేంగ కెక్కణా?

హయ్యోరాంతా!...నాన్న కాస్తా ఆవెంకట్రావయ్యగారిచేత ఒప్పించాడు—అమ్మాయిని వాళ్లబ్బాయికి చేసుగోవడానికి! పిల్లోచ్చి దిగుకోగా! కటాబిటిగా సమ్మంధాలు తేల్చుకోవడం చాతకాకేనా, ఇంత శ్రద్ధగా ఆలోచిస్తున్నదీ? అడుగడం వ్యర్థంగా ఆ వెంకట్రావయ్యగా రొప్పుకుంటాడని గానూ, ఆయనతో లౌక్యం ఏమున్నదీ?...ఆయన లక్షరూపాయలు సంపాయిస్తేమటు కమ్మాయిలాంటి కోడలు నస్తుందా ఏంవిటి? నాన్న కీమాత్రం తెలీదేం? తనకే అంతా తెలిసినట్టు ఇంటావిడ... "మీ వల్ల ఇన్నాళ్లబట్టి కాకనేపాయె. మాదగారు చూడండి!" అంటూంది! "ఎందుకు చేశావు నాన్నా, ఈపని?" అంటే, "ఇటువంటి దేదీ చెయ్యకుండా పిల్ల పెళ్లి అవుతుందా?" అంటాడు నాన్న. పిల్ల పెళ్లంటే ఈరోజుల్లో మాటలా?

ఇంత ఘనకార్యం సాధించినందుకు తనకు మెచ్చుకుని మేకతోలు కప్పలేదని ఎందుకుచేశా వన్నానని నాన్న కోపం వొచ్చింది. అమ్మ నాన్నా వెళ్ళిపోయినారు. అనగూడదు గాని, ముసలివారంతా ఇంతే!

ఏంవయిందో అయింది. వెంకట్రావయ్యగారు వొప్పుకోనే వొప్పుకున్నారు. మామూసంలో అమ్మాయి పెళ్లి చేసెయ్యాలనుంటే... ఆవెంకట్రావయ్యగారు మొదట్లో "అలాగేనండీ! మీనాన్నగారు చెప్పారు. ఆయనెంత యోగ్యుడండీ! ఆయన్ను రమ్మనండి అంతా స్థిరం చేద్దాం" అన్నవాడు కాస్తా...నాన్న వెళ్లిపోయినా డనేసరికి అలా నీళ్లు నవిలాడేం? ఆఖరుకు వారంరోజులు తిప్పి మానా డిస్కుడు చేసుకోవనుకున్నాడని తొంటె చెయ్య బయట పెట్టాడేంవిటి?

అనుమానం వొస్తే ఆడదాన్నడుగు! "ఏమండీ, మాదగారి ఎక్కువేవీ లేదనీ మీరడిగినా ఆ వెంకట్రావయ్యగా రొప్పుకుంటారని అంటిరే? ఇలా అయిం దేం మరీ?" అం దిటావిడ. ఏంవిటా కుంటిప్రశ్న? అసలా వెంకట్రావయ్యలాంటివాళ్ల మాట కువలేవేంటి? అది నాలిగో తాటిపట్టో గాని, అయనగాంగా ఔనన్న నోటితో కాదనగలిగాడు. తక్కువ్వాళ్లకు సాధ్యవా? అటువంటి నిలకడలేని మనిషేత అవునని పించడమేనా, నాన్న ప్రయోజకత్వం?

అంతటితో అయిందా? "ప్రకాశంగారో, ప్రకాశంగారో?" అని చంపుకుతిన్నాడు నాన్న! ఆ ప్రకాశంమటు కెంజేశాడు? మాట ఖాళీ చేశాడు. "మీపిల్ల కింకా పద్ధాలుగేళ్లని గమూ అన్నారూ? తొందరేం లేండి? రెండేళ్లాగండి, ఆలాగే చూద్దాం" అన్నాడు! ఇంత లావు సమ్మంధంగోసఁగని రొండేళ్లాగాలి! నాన్న ఆలోచన్నీ ఇంతేగా? ఏంవిటో చెప్పాస్తుం దంటావిడ.

ఏంవయితే పరేశ...మామామాసంలో పెళ్లి చేసి తీరాలి. అలాగం టే మరి లక్ష్మణ్రావు తిమ్మక్కు తప్పదు...మంచిరోజు చూసి తాంబూలాలిచ్చేసుగోవాలి.

"ఇంతకలసమ్మంధవూ కాదు. అందరికైన సమ్మంధవూ కాదు. ఇదేంవిటండీ?" అంటూం దంటావిడ. ఈ ఆడాళ్ల నసకు అంతుండా అని.

చైనాలో అమెరికన్ జర్నలిస్టులు

చైనాప్రభుత్వంకోరిక ననుసరించి, అమెరికన్ ప్రభుత్వం నలుగురు ప్రసిద్ధపత్రికా రచయిత లను అమెరికానుంచి చైనాకు పంపుతూవుంది. వీరు, వార్తలు, వార్తాని తాలు, రేడియోప్రోగ్రామ్స్, బ్రేడ్‌జర్నలిజం మొదలైన విషయములలో చైనావారికి సలహాలు నిస్తూవుంటారు.

కొలంబియా యూనివర్సిటీకి చెందిన గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ జర్నలిజం, వారు చైనాలో జర్నలిజం స్కూల్‌ను స్థాపించడానికి నలుగురిని వేరే పంపుతూవున్నారు. ఈ ఎనిమిదిమందికీ చైనాప్రభుత్వం వసతి సౌకర్యాలు చేస్తుంది.

చైనానుగురించిన వార్తలు, విశేషాలు, అవి ఇందువల్ల ఇకమీదట అమెరికన్ ప్రజలకు అధికంగా తెలియడానికి అవకాశాలున్నాయనీ, చైనా-అమెరికాల సంబంధం సన్నిహితం కాగలదనీ వాషింగ్టన్‌లో అభిప్రాయపడుచున్నారు.

జర్మనీలో జపాను రాయబారి సైనిక కేంద్రస్థానానికి వెళ్లి హిట్లరును రిబ్బన్‌ట్రాపును సందర్శించి, యూరప్ యుద్ధ స్థితి మర్యాదను, మిత్రమండలి ఎత్తులను ఎదుగోర్కటానికి జరగనీవేసి ఎదురెత్తులనూచ్చి సంభాషించారట.

* * *

ఎం. ఎస్. అనేగారు యీమధ్య చిమూరు వచ్చారు. ఆచార్య భిన్నాశేగారు చిమూరులో ఏర్పరచిన వనకాలు సెంటర్‌ను చూచారు. గాంధీజీ చదవవేసేదాకా నిరాహారదీక్ష పూనవద్దని భిన్నాలీగారికి అనేగారు సలహా చెప్పారు.

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీరావినూతల ఆంజనేయులు

ఆగస్టు 9 తేదీ మొదలు 15 తేదీ వరకు

[అశ్వనులను జన్మఱాశ్వ, నంద్ర (గోరార) లగ్నములు ననుసరించి గ్రహించునది. దశాగుణ్యాల ననుసరించి ఫలితములు మారవనుట గాన పరమ ప్రమాణములుగ నిందరాదు.]

గ్రహస్థితి

రవి, సురువులు (కటకం) చంద్రుడు. (శుక్ర, నృశ్చిక, ధనుర్మకరములు.) కుజుడు 12 నుండి నృషభం) బుధ శుక్రులు (సింహం) శని (మిథునం)

ఫలము

(గ్రహబల నీక్షణముల ననుసరించి వ్రాయబడినవి. అనుసరణీయములు కావు.)

పట్టు, ప్రత్తి, (నూలు)

12 వ తేదీ కుజచలనం, ప్రత్తి, సన్నని వస్త్రములూ, హెచ్చు నెంబర్లనూలు మొదలగువానియందు కొంతమార్పు కలిగించును. సన్న నంబర్లు కొంతధర తెగ్గులకు కూడా అవకాశము కలదు.

బంగారు - వెండి

9, తాత్కాలికముగ చలామణి కొంత హెచ్చును. వ్యాపారమూ, స్పెక్యులేషన్ కొంత అస్థిరముగ నుండును. వారాంతము గోపల స్పెక్యులేషన్‌కు అపుదల కలుగుట కుకూడా వీలున్నది.

వాటాలు

చలామణి అస్థిరముగ నుండును.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్లుధాన్యములు (వరి-గోధుమ మొలి) కొంత తిన్గులకునూ పప్పుదినుసులు కొంత హెచ్చుటకునూ కూడ అవకాశం కలదు. ప్రదేశముల ననుసరించి వ్యత్యాసములు హెచ్చుగ నుండును. నూనెలు తాత్కాలికముగా పైన కొంత హెచ్చును.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ద్వితీయంలో కుజప్రవేశం, అర్థాష్టమంలో గురువూ రాబోవువారాల్లో కొంత కష్టాలను సూచిస్తుంది "లక్ష్మికి భర్తయైన నారాయణునికికూడా ఈబలం మనో వైకల్యాన్ని కలిగిస్తుంది" అని శాస్త్రసమ్మతం.

ఈవారంలో ఈ గ్రహస్థితి మీదశాభుక్తులు మీకుల అనుకూలంగా యుంటేనే కాని మీలో చాలామందికి ఉత్తరోత్తరా మనోజుగుప్సకు కారణాలు కలిగిస్తుంది. "ఏది కలిగినా దైవాధీనం" అని శాంతికలిగి యుండడంవల్ల మేలుకలుగుతుంది ప్రయాణం, నూతనయత్నం. 14.15 కొంత లాభకరం.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

లగ్నంలో కుజప్రవేశం, తృతీయంలో గురువులూ, సుఖంలో శనిబలం మీకునూ వృత్తివ్యాపారాల్లో ఉత్సాహం, పైస్థితి కలిగించవలదు. ఆర్థికచలామణికి కొంతఇబ్బంది కలుగుతుంది కాని సమయంలో సహాయం లభించడంవల్ల పద్దుబాగు అవుతుంది. ప్రయాణం 11 తేదీల లాభకరం. సర్వజ్ఞ కార్యక్రమం, పరిష్కారాలూ ఆలోచించి నవే మంచికొంటే స్పెక్యులేషన్ తలపెట్టనగ్గు.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో కుజచలనం తాత్కాలికంగా వృత్తివ్యాపారాల్లో కొంత చిక్కులు కలిగించినా, కుటుంబస్థితి మేలుగా యుండడంవల్లా, బుద్ధిబలంవల్లా తప్పులో కలుగుతాగు. 9 మాత్రం క్రింది నాకర్లపై కన్నుంచండి ఇతరుల మాట పాటించక,మీ అంతరాత్మ సూచించిన ప్రకారం నడుచుకోవడం ఉత్తమం. ప్రయాణం 13 లోపుగానే ముగించండి. పరిష్కారాలేమీ తలపెట్టకండి. 11 శుభవార్త, అలంకరణం.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో గ్రహబలం 11 దాకా మనస్థితిమార్పు కలిగించును. ప్రయాణం నూతనయత్నం తలపెట్టకండి. వారాంతంలో ప్రయాణం సౌఖ్యకరం. 12 నుండి వ్యయంలో శనిసంబంధంవల్ల కొంత అభిప్రాయభేదాలు కలిగినా పరిష్కారాలు అనుకూలం అవుతవి. 9. శనుకూ, 10. 11 ల్లో మనోజయస్వకారణాలు కలుగుతవి. స్పెక్యులేషన్ కొంత లాభకరం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో లగ్నానికి శని వీక్షణం, లగ్నాధిపతి వ్యయంలో, కొంత ఒత్తిడిని వృత్తివ్యాపారాల్లో కలిగిస్తుంది. కాని లగ్నంలో శుభసంబంధంవల్ల అన్నీ పద్దు వాటు అవుతవి. భాగ్యాధిపతికి, రాజ్యాధిపతికి ఉత్తరోత్తరా మీరు మీవృత్తివ్యాపారాలూ, ఉద్యోగం శ్రద్ధగా జరుగుకోవడంవల్ల కలుగబోయే మేలును సూచిస్తుంది. ప్రయాణం సాగదు. 14, 15 తేదీలు నూతనయత్నానికీ, పరిష్కారాలకూ అనుకూలం.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో మీ వృత్తి వ్యాపారాల్లో మీమనస్సు చాలా అస్థిమితంగా యుండే సూచన లున్నై.మీపు పరిపడని కార్యాల్లో ప్రవేశం మాత్రం వద్దు. ముఖ్యంగా స్పెక్యులేషన్ మిమ్ము తప్పుదారిలానుతుంది.చదువుకూ, ఆధ్యాత్మిక ప్రయత్నాలకూ ఆటంకాలు కలుగుతై. ప్రయాణంసాగదు. మీలో దాగియుండే ధైర్యసాహసాలు కొంత ప్రకటించడం అవసరం అవుతుంది.

తుల

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

అంగారకగ్రహం విష్ణుచక్రం లాంటిది. సప్తమాధిపతులూ (సప్తమానికి స్వస్థాన సంబంధంవల్లా, అష్టమంలో స్వస్థాన (ధన) వీక్షణంవలా) మీపుమాత్రం ఇంద్రియ తృప్తికీ, ఆర్థిక విషయాల్లో ఆటంకం మాత్రం కలిగించగు. ఈవారంనుండి డబ్బు సంపాదించడానికి ఆలోచనలు ఎక్కువగాచేస్తారు ప్రయాణంసాగదు. ఎక్కువ లాభకరంకాకపోయినా పరిస్థితులు శాంతంగా జరిగిపోతై. పరిష్కారాలు మాత్రం ఈవారం ఆపండి.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో మీరు మీవృత్తివ్యాపారాలు ఉత్సాహంతో సాగించడానికి, కుటుంబస్థితి మేలుగా యుండడానికి అవకాశాలున్నై. వృత్తివ్యాపారాల్లో మీలక్ష్యం నుతిస్తగు. స్పెక్యులేషన్ అత్యంత జాగ్రత్తతో సాగించకలుగుతారు. ప్రయాణం 10 11 ల్లో తప్ప లాభకరం కాదు. ధైర్యము స్వల్ప అనారోగ్యం కలిగి సర్దుబాటు అవుతుంది. మిత్రులు ఇవచరోయాయి సమయంలో చేస్తారు. 12 13 కండ్లుమంట. అకౌంట్లు జాగ్రత్త.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈవారంలో కుజచలనం మీకు కొంతకొంత అభివృద్ధిచేస్తుంది. ప్రయాణాలకు అవకాశం కలిగినా, వృత్తివ్యాపారాలు సానుకూలకాలాల్లో ఉత్సాహంతో సాగనకలుగుతారు. పెట్టుబడులూ కలుగుతవి. ఉద్యోగంలో ఉత్సాహంతో ముందుకు పోవడానికి అవకాశాలు కలుగుతవి. అనవసరపందేలకు దూరకాకుండా మీ అభిప్రాయాలను 12 నుండి అమలులో ఉంచండి ప్రయాణానికి అవకాశం లేదు. ఇంట్లో అవివాహితులకు శుభకార్యం. 13. 14 ప్రయత్నలాభం, శుభవార్త, సంతోషం.

ఆంధ్రాభ్యుదయం

కె. శరగోపన్, బి. ఏ. బి. యల్.

మద్రాసు రాష్ట్రములో చేరియుండుట వల్ల, ఆంధ్రులకు కొన్ని చిక్కులున్నవి ప్రత్యేక రాష్ట్ర మేర్పడినమీదట ఉద్యోగములో భౌతిక సంపత్తివృద్ధి భౌసాభివృద్ధి ఇత్యాదులలో ప్రత్యేక సౌకర్యములకల్గుటయు నిజమే. కాని యిప్పుడు మనకున్న బాధలన్నియు మద్రాసురాష్ట్రంలోనుండుట వల్ల గల్గినవని ప్రత్యేకరాష్ట్ర మేర్పడినంతనే సర్వబాధలను నివారణయగునని యెంచుకొనుట భ్రమజని తమని తోచును. ఇప్పటి మన నిరుద్యోగవ్యాధిగ్రస్తతలు అల్పాయుష్కత, దారిద్ర్యం, అజ్ఞానము, ఇట్టి పన్నియు దేశపరాధీనతవల్ల కల్గినవి. ఇవి ప్రత్యేకరాష్ట్ర మేర్పడినంతనే తొలగవు. భారతస్వాతంత్ర్యంవల్లనే పోవును. ప్రత్యేకరాష్ట్ర మేర్పడిన లీపోరు, బెంగాలు, ఒరిస్సా, సింధుల ప్రస్తుతస్థితి చూడుడు. ప్రత్యేకరాష్ట్రంవల్ల కొంత సౌకర్యము మాత్రము కల్గును. ఇప్పటిరాజ్యాంగం ప్రకారం కేంద్రపరిపాలనలోను, ప్రజాప్రతిభువు నిజమైన అధికారములేదు. మరి రాష్ట్రముఖ్యవిషయములలో రాష్ట్రపాలన పద్ధతి కేంద్రరాజ్యముకు (ఇప్పుడు బ్రిటిషు ప్రభుత్వమునకు) లోబడియుండును. రాష్ట్రపాలనయే సర్వస్వము నమకొనుటవల్ల కొంత హానియె కల్గును. రాష్ట్రాలబ్ధికొర కాందోళన చేయుట,అది లభించలేదని నిరాశవ్యవసాయములు పొలసుట, ప్రభుత్వము మనరాష్ట్ర మీయనందుకు వారో వీరో కారకులని పరస్పర దూషణల చేయుటలేగాని, ఆంధ్రాభ్యుదయమునకు వలయు కొన్ని ముఖ్యవిషయములు గూర్చి చాలమంది కృషిచేయుటలేదు. అటు దృష్టిని నిలుపుటలేదు. తీరా, రాష్ట్రము దొరికినప్పుడు ఇట్టి దృక్పథంలోనే ఉంటే, వెంటనే బాధలన్నియు పోవుటలేదని ఆశాభంగమును కల్గును.

ఆంధ్రాభివృద్ధి కావలెనని గొంతెత్తినాంధ్రులెల్లడింపుడుట కన్న, తగు కార్యక్రమము నుద్యమములో జేర్చి కృషిచేయుటే సాధకము. ప్రముఖులను ఉద్రేకపడుట పరస్పరం కలహించుట మామూలయినది. ఇప్పుడాంధ్రప్రాంతంలో ప్రతిరంగంలో విభేదాలు పరస్పరదూషణలు, కలతలు సాగుచున్నవి. వేరు లెత్తనక్కరలేదు. కాని ఈ కలహశీలత రాజకీయంలో, పరిశ్రమరంగంలో, సాంఘిక ధార్మికరంగాలలో, ఆర్థికరంగంలో, శుదకు సాహిత్యరంగంలోను, వ్యక్తులలోను ఆయా సంస్థలకు మధ్యన చెలరేగును. ఆంధ్రుల ప్రగతిని నిరోధించుచున్నది. సహనము, సమన్వయదృష్టి, సౌమ్యభావమున వుంటే పరస్పరసహకారము జరిగి, అభివృద్ధి వేగముగ జరిగి యుండును.

ఆంధ్రులకు సహజప్రతిభయు, కృషిశీలతయు లేకపోలేదు. ఆంధ్రేతరప్రాంతాలలో అక్కడివారి సహకారంతో ఆంధ్రులెందరో ప్రముఖులై అఖిల భారతఖ్యాతి గాంచినారు. ఆంధ్రప్రాంతంలోనే పరస్పర సంఘర్షణము, ద్వేషము హెచ్చుగ నుండుట శోచనీయము.

ఈదుస్థితి పోవుటకు మన ఆహారవ్యవహారములలో కొంతమార్పు చేయదగునని నాకు తోచినది. సంఘతత్త్వము, వ్యక్తిత్వము పై నాధారపడును. దేహ మన స్థత్వములు మన ఆహారవ్యవహారములబట్టి మారుచుండును మనపూర్వజులు లేగాక యిప్పటి మన ఘనవైద్యులు నంగీకరించుచున్నారు. మిరపకాయ,ఆవకాయ, వేపినప్పు దినుసులు,గోంగూర ఆంధ్రాహారంలో నిప్పుడు ప్రముఖముగన్నవి. ఇవి కుంకుడు కాయతో తిలంటులు మనలో మామూలు. పొగాకు చుట్టికాల్చుటయు దినదినము హెచ్చుచున్నది. ఇవి మరికొన్నియు యాంధ్రుల ఆరోగ్యమునే గాక వారి మనస్తత్వమును ఉద్రేకకరమగు దేహంలో ఉహుములాపిడి హెచ్చించి, సంఘర్షణ కల్గించును. వివాహారముల పద్ధతులు బాలించి, సాత్వికబల మేర్పడుటకు తగు సంస్కరణముల నూహించి వాటిని జనులలో ప్రచారముచేసి వ్యాపింపజేయుట, ఆంధ్రుల పురోభివృద్ధికి ఆవశ్యకము.

హిందీప్రచారమును జాతీయతకు మనయభ్యుదయమునకును తోడ్పడునని, ఆంధ్రులకితరప్రాంతములతో సంసర్గము హెచ్చించును, వ్యాపారాదులు వృద్ధిచేయును. మరియు నైజాం ఆంధ్రులకు ప్రక్కప్రాంతపు ఆంధ్రులకు ఇతరహిందూముస్లిములకు మధ్యమ భాషాసంబంధము హిందూస్థానిద్వారా హెచ్చును. తిక్కన్న, పుద్రాసు సంస్థీయులకన్న ఆంధ్రులు హిందూస్థానిని నేర్చుకొను టెక్కువసులభము, సుకరమును. మొదట మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రులే హిందీయభ్యాసంలో నగ్రగాములైరి. కాని యిందులోని స్థితి యిప్పుడు మారినది.

నిర్మాణ కార్యక్రమపు అంశములలో ఆంధ్రమహాసభవారు ఆంధ్రసంఘపుప్రముఖులను తగు కార్యక్రమ మేర్పర్చి ప్రబోధముచేసియు, ఆంధ్రుల పురోభివృద్ధికి బాటు చేయవచ్చు. చర్కాసంఘం, హరిజన సేవకసంఘం ఇట్టివి ప్రత్యేకముగా నున్నవి కదా యని కొంద రనవచ్చు. కొన్నిముఖ్యమైన నిర్మాణకార్యాంశములకు అఖిలభారతసంస్థలను, వాటికి ఆంధ్రశాఖ లున్నమాట నిజమే. కాని ఆ యాంధ్రశాఖలకైనను ఆంధ్రమహాజనుల సహాయము బానుగ నున్నచో చక్కగ వృద్ధిపై పనిచేయును. ఆంధ్రప్రాంతంలో ప్రజాదరము తక్కువగ నుండి ఆంధ్రరాష్ట్రపు నాయకులు సరిగా పూనకోనందువల్ల హరిజనసేవకసంఘాలు, ఆంధ్రశాఖలు తక్కిన కొన్నిప్రాంతాలవాటికన్న చాల వెనుకబడి యున్నవి. వీటికి తక్షణ్యవసాయము, ఉత్సాహవంతులగు యువకుల కార్యకర్తృత్వము నూహించి తగు సన్నద్ధి. వాటి కార్యభారమును ప్రముఖులు వహించి ప్రజలదృష్టిని ధనికులసాంఘికాతిని వీటివైపు మరల్చి ఉత్సాహముతో సాంఘిక కార్యాకాదిరంగములలో కార్యక్రమము నట్టిగ సాగింపవలె. ఇట్లు అన్నిరంగములలో అనగా సర్వతోముఖంగా ఆంధ్రరాష్ట్రపు నట్టి సర్వాభివృద్ధిగల్గి స్వస్థనే, నిజమైన ఆంధ్రాభ్యుదయము గల్గును.

చైనాఅధ్యక్షులు డా॥ టిన్ పెక్ గాంగు 2 వ చనిపోయారు జనరల్ చాంగ్‌కైషేక్ గారు కొత్త అధ్యక్షుని నియామకం జరిగేవరకూ అధ్యక్షునికార్యముల నిర్వర్తిస్తారని ప్రకటింపబడింది.

వ్యాపారమర్మాలు

ఈ దిగువ వ్యాపార మర్మాలకు తెలుసుకొని ధనాన్ని ఆర్జించుకొనండి. ఈమర్మాలన్ని ఒక పారిశ్రామిక శాస్త్రజ్ఞుడే (ఎం. ఎస్. సి.) పరిశీలింపబడి ఆమోదింపబడినవి. గలభయు, చవక, ఎక్కువలాభాలు గణించుకొనవచ్చును.

కాస్కు సాల్యూషను:—బిరడా చేయబడిన సీసాను సాల్యూషనులో ముంచి ఆరపెట్టండు. సీసాపైన అందముగా పారవేయండి, మూసుకొనును. మందును తయారు చేయు ప్రతి ఒక్కరికి అవసరము.

2. దోమనాశి:—కొలదిచుక్కలు దోమలను పోగొట్టును.

3. మూషిక సంహార:—ఎల్కలకు చంపుమందులలో కెల్ల ప్రశస్తమైనది.

4. కుట్టు యంత్రము:—నూనె ఒకే ఒక చినుకు. వ్యాపరుచేసి అమ్మవచ్చును.

5, వార్తాపత్రికలు, పేంగజైనలలోని చిత్రాలు, వ్యంగ్యచిత్రాలు, యింకొక కాగితముమీదకు, వూరికే రుద్ది మార్చవచ్చును.

6. ఫ్లిట్‌వంటి స్ప్రే:—అన్నిరకాల ఈగలను, దోమలను, అపాయకరమైన చీమలను చంపివేయును ప్రశస్తమైన క్రిమి సంహారిణి. ప్రతిదానికి చేయు విధానము మొదలైన పూర్తి వివరాలకు, ఫార్ములాకు రు. 0-12-0 పెట్టి ముందుగా పంపిన పోస్టేజి ఉచితము. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను. M(2-82)

COMMERCIAL SYNDICATE,
No. 8, Chowk Mati, Lahore.

రూ. 1,000 లు పందెం

అద్భుతమైన పరిశోధన

మాజిక్ ఉంగరం

మాజిక్, కనికట్టువిద్యలు లంగా తయారు చేయబడిన యీ ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. అపాయం, రోగం కలిగించకపోయుండి. కష్టగ్రహాలేమి పనియలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, సేవలో జయంపొంది, మితిలేనిధనం ఆర్జించ వలసినారు చేయేల ఈ ఉంగరం మీకు వుంగరము. వెల రు 1-15-0 లు పోస్టేజి రు. గుణంలేదని ఋజువు చేస్తే వెల వాపసు. 2 (2.80)

SHRI RATNAGIRI SWAMI,
B. No.282, (A.P.M.) LAHORE.

గుణమేచెప్పగలదు

మెక్‌గ్రోలా ఏకారణంచేత నిలిచిపోయిన బహిష్టుకైనను మంచి మందు. బాటిల్కకి రూ. 3/-

సైఫిలినో కోల్పోయిన రామపుష్టి, పుంసత్వము, మనోబలాన్ని చేకూర్చుతుంది. కొత్త రక్తాన్ని పుట్టించు, నిగ్రహశక్తిని కలిగించును. రూ. 2/12 వి.పి. 12 అణాలు అధికం.

సిఫిలినో (పరీక్షకైనను సంతానవిరోధి. శాశ్వతమూగా నిలువులు రూ. 4-0-0. తాత్కాలికం. రూ. 2-0-0.

HIMALAYAN RESEARCH LABORATORY,
SIRAJGUNJ, :: BENGAL.

స్థానాలు:—లాహోర్ & న్ర, 93, చైనాబజారు, మద్రాసు.

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు
మెహతా కంపెనీవారి

సుందరి ఎలిగ్‌జిర్
SUNDARI ELIXIR

ఋతుశోషములకు దివ్యౌషధము. శ్రేష్ఠమైన ఆయుర్వేద, అలోపతియందు దినుసులతో తయారుచేసుబడినది. సుప్రసిద్ధ వైద్యులచే [illegible] చున్నది.

కమిట్టు లండరివద్ద దొరుకును

K. S. Mehta & Co, Madras.

హైదరాబాదు ఏజంట్లు:
పెంట్రలు మెడికలుబజ్జీయ్, సికిందరాబాదు.

కుష్టు, బొల్లి వగైరా

మేకయుష్పుత్ర, వెగ, పవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, [illegible] పురం, తూ॥ గో॥ జిల్లా.

"లివరైట్"

పిల్లల కడుపులో బలవ్వాదికి

Edited, Printed & Published by S. Sambhu Prasad,
at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T., Madras.